ప్రియురాలి కోసం.. స్నేహితుడి హత్య

24గంటల్లో మర్డర్ కేసును ఛేదించిన కీసర పోలీసులు

నిందితుడు పృథ్వీరాజ్

కీసర, డిసెంబర్ 12: మర్డర్ జరిగిన కేసును కీసర పోలీసులు కేవలం 24 గంటల్లోపే ఛేదించారు. కేసు వివరాలు కీసర సీఐ వెంకటయ్య మీడియాకు వెల్లడించారు. కాప్రా మండలం ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండే చినబోయిన కనకయ్యకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు మహిపాల్ డీజే ప్లేయర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కీసర మండలంలోని ఆర్‌జీకే కాలనీలో నివాసం ఉండే పృథ్వీరాజ్(27)తో మహిపాల్‌కు స్నేహం ఏర్పడింది. తరువాత వీరికి ఓ యువతి పరిచయమైంది. ఆ యువతి మొదట పృథ్వీరాజ్‌ను ప్రేమించగా.. అతను ఆమెను పెండ్లి చేసుకునేందుకు యువతి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. దీంతో కొన్నిరోజులు ఆ యువతి పృథ్వీరాజ్‌ను దూరంపెడుతూ తన వృత్తిలో భాగంగా మహిపాల్‌తో చనువుగా ఉంటున్నది. ఇది గిట్టని, పృథ్వీరాజ్ మహిపాల్‌పై కక్ష పెంచుకున్నాడు. అతడిని చంపి ఆ యువతిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. పృథ్వీరాజ్ పథకం ప్రకారం.. ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం దమ్మాయిగూడకు వచ్చి వేరే వ్యక్తి ద్వారా పని ఉందని మహిపాల్‌ను పిలిపించి వైన్స్‌లో మద్యం తాగించాడు. అక్కడి నుంచి తన బండిపై ఎక్కించుకొని డంపింగ్‌యార్డు పక్కన ఆర్‌జీకే కాలనీ వెనుక గల కొండపైకి తీసుకెళ్లాడు. అక్కడ తన వెంట తెచ్చుకున్న కత్తితో పొడిచి చంపి అక్కడి నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా.. పృథ్వీరాజ్ చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని కోర్టుకు రిమాండ్ చేశారు. కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLICATION NOTICE
NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
GOVT. OF INDIA
(Constituted Under the Consumer Protection Act, 1986)

Telephone No. 24608714, 711
Fax No. 24651505, 24651519
Website : http://ncdrc.nic.in

Upbhokta Nyay Bhawan
'F' Block, GPO Complex, INA,
NEW DELHI-110 023

First Appeal No.162/2022
WITH
IA/2066/2022, IA/7786/2022,
IA/12225/2024, IA/16491/2024
(Against the order dated 23 Dec 2021 in Complaint Number 218/2014 of the State Commission Telangana)

ANU'S FERTILITY CLINIC ... Petitioner/Appellant
Versus
R. SOUJANYA & 4 ORS. ...Opposite Party/ Respondent(s)

To,
1. R. SOUJANYA
RH-5, 7-1-29, United Avenue,
Leela Nagar, Ameerpet, Hyderabad,
Telangana-500 016.
2. EESHA HOSPITALS,
Somajiguda, Hyderabad
CEO
EESHA HOSPITALS,
Somajiguda, Hyderabad, Telangana

NOTICE

WHEREAS in these First Appeal No. 162/2022 filed against the order Date 23-12-2021 in Consumer Complaint No. 218/2014 arising out of the Order of the State Commission, Telangana you have been arrayed as Respondent No.1 & R-3.

AND WHEREAS hearing notice sent to you by registered post has been received back with a postal remark R-1 with postal remarks "ADRESSES MOVED" and R-3 "ITEM DELIVERED"

NOW, THEREFORE, TAKE NOTICE through this publication to appear before this Hon'ble Commission in person or through your Counsel/Authorized Representative on 16th Jan. 2025 failing which the appeal will be disposed of on merits in your absence.

Dated this New Delhi
the 03 Dec. 2024
Sd/-
ASSISTANT REGISTRAR

బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని సాగర్ సొసైటీ పక్కన వివాదాస్పద స్థలంలో ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది (ఫైల్).. తాజాగా అదే స్థలంలో తిరిగి బ్లూ షీట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

నాడు ప్రభుత్వానిది.. నేడు ప్రైవేటుదా?

సాగర్ సొసైటీలో వివాదాస్పద స్థలం చుట్టూ బ్లూ షీట్లు ● ఫిర్యాదులొచ్చినా.. పట్టించుకోని రెవెన్యూ అధికారులు

బంజారాహిల్స్, డిసెంబర్ 12: 45 రోజుల క్రితం ఖరీదైన స్థలాన్ని ఆక్రమించారంటూ షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆగమేఘాల మీద అక్కడకు చేరుకుని సుమారు రెండు వేల గజాల స్థలం చుట్టూ ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన బ్లూ షీట్లను కూల్చేసి ప్రభుత్వ స్థలం అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కట్ చేస్తే రెండ్రోజుల క్రితం సదరు స్థలం చుట్టూ కూల్చేసిన బ్లూ షీట్లను తొలగించి దర్జాగా కొత్త బ్లూ షీట్లను ఏర్పాటు చేసుకున్నారు. అయితే, రెండ్రోజులు గడిచినా షేక్‌పేట రెవెన్యూ సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.., షేక్‌పేట మండలం సర్వే నం. 403లోని టీఎస్-1లో బంజారాహిల్స్ రోడ్ నం.2లోని పార్క్ హయత్ హోటల్ పక్కనున్న సుమారు 5.16 ఎకరాల స్థలం విషయంలో ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జి.వివేక్, జి.వినోద్ కుటుంబ సభ్యుల మధ్యన న్యాయస్థానాల్లో వివాదాలు నడుస్తున్నాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారం, టీఎస్-1లోని 5.16 ఎకరాల స్థలం మొత్తం ప్రభుత్వానిదే అని రెవెన్యూ శాఖ వాదిస్తుండగా, ఈ స్థలాన్ని తాము ప్రైవేటు వ్యక్తుల వద్ద కొనుగోలు చేశామని ఎమ్మెల్యే వినోద్ కుటుంబం వాదిస్తున్నారు. ఈ వ్యవహారంపై టైటిల్ కోసం సిటీ సివిల్ కోర్టులో కేసు నడుస్తోంది. ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దంటూ యథాలాపంగా కొనసాగించాలని కోర్టులో ఆదేశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఈ స్థలాన్ని ఆనుకుని కింది భాగంలో సాగర్ సొసైటీని ఆనుకుని ఉన్న ఉమెన్ కో ఆపరేటివ్ సొసైటీకి, కోర్టులో ఉన్న 5.16 ఎకరాల వివాదాస్పద స్థలానికి మధ్యన ఉన్న సుమారు రెండు వేల గజాల స్థలంలో అక్టోబర్ 30న కొంతమంది వ్యక్తులు బ్లూ షీట్లను ఏర్పాటు చేయగా, అక్కడకు చేరుకున్న సికింద్రాబాద్ ఆర్డీవోతో పాటు స్థానిక తహసీల్దార్ అనితారెడ్డి ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ఈ స్థలం ప్రభుత్వానిదంటూ.. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే, తాజాగా మరోసారి స్థలం చుట్టూ బ్లూ షీట్లు ఏర్పాటు చేశారని స్థానికులు ఫిర్యాదులు చేసినా రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎవరి ప్రోద్బలంతో ప్రభుత్వ బోర్డులు పెట్టారు..? ఇప్పుడు ఎవరి ప్రోత్సాహంతో మరోసారి బ్లూ షీట్లు వేశారన్న అనుమానాలు అనేకం వ్యక్తం అవుతున్నాయి.

ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లో సత్తాచాటిన నారాయణ విద్యార్థులు

సిటీబ్యూరో, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ 2024లో నారాయణ విద్యార్థులు సత్తాచాటారు. ఈనెల 1 నుంచి 11వ తేదీ వరకు రొమేనియాలోని బుకారెస్ట్‌లో జరిగిన 21వ ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫైనల్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి తమ అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు భవ్య గున్వాల్, శ్వేతాంక్ అగర్వాల్‌లు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూరనారాయణ, పి.శరణినారాయణ తెలిపారు. విద్యార్థుల విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ వీరి విజయం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తాయని డైరెక్టర్స్ చెప్పారు. ఈ సందర్భంగా విజేతలను అభినందిస్తూ వారికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునిత్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ట్రేడింగ్‌లో రూ.12.60 లక్షలు మాయం

సిటీబ్యూరో, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ): మేము చెప్పినట్లు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టండి భారీ లాభాలు ఆర్జించండంటూ సైబర్ నేరగాళ్లు ఓ ప్రైవేట్ ఉద్యోగికి రూ.12.60 లక్షలు టోకరా వేశారు. వాట్సాప్‌లో అంబర్ క్యాపిటల్ అనే సంస్థ నుంచి ఒక నెల రోజులు ఫ్రీగా స్టాక్స్ ట్రేడింగ్‌పై ట్రైనింగ్ అంటూ మెసేజ్ వచ్చింది. దానిని చూసిన బాధితుడు మొదట కొన్నాళ్లు ఉచితంగా స్టాక్స్ గురించి తెలుసుకొని ఆ తరువాత రెండు నెలలకు రూ.10వేల సభ్యత్వం తీసుకుంటే సెబీలో రిజిస్ట్రార్ చేసుకొని పేరున్న కంపెనీల స్టాక్స్ కొని ట్రేడింగ్ చేద్దామంటూ నమ్మించారు. తమ సంస్థకు చెందిన యాప్ ఉందని, దానిని డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ నమ్మించారు. లింక్ పంపించి దాని ద్వారా స్టాక్స్ కొని విక్రయించేందుకు ఉపయోగించారు. నమ్మకం కోసం మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టడంతో లాభాలొచ్చాయంటూ కొన్ని లాభాలు చూపించారు. ఆ తరువాత ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టండి ఐపీఓ తీసుకుంటే మంచి లాభాలొస్తాయంటూ నమ్మించి దఫదఫాలుగా రూ.12.60 లక్షలు కాజేశారు. యాప్‌లో భారీ లాభాలు చూపిస్తుండగా, వాటిని డ్రా చేసుకోవడానికి అనుమతి లేదు. అయితే 20శాతం కమీషన్ చెల్లించి వాటిని డ్రా చేసుకోవాలంటూ నేరగాళ్లు సూచించడంతో ఇదంతా మోసమని బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు సీజ్

కొండాపూర్, డిసెంబర్ 12: శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధి కొండాపూర్ డివిజన్ సిద్ధిక్‌నగర్‌లో గురువారం పలు అక్రమ నిర్మాణాలను సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఇటీవల సిద్ధిక్‌నగర్‌లో ఓ నిర్మాణం కోసం తవ్విన గోతుల కారణంగా పక్కనే ఉన్న భవనం పక్కకు ఒరిగిన ఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో అధికారులు అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక నజర్ పెట్టారు. ఇదే క్రమంలో సిద్ధిక్‌నగర్ కాలనీలో వెలసిన అక్రమ నిర్మాణాల వివరాల సేకరణకు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించి, సీజింగ్ నోటీసులు జారీ చేసిన నిర్మాణాలను ఒక్కొక్కటిగా సీజ్ చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం సిద్ధిక్‌నగర్‌లో 6 అక్రమ నిర్మాణాలను సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీఎస్ జీషన్, టైన్ మెన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

నగర సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ): నూతన సంవత్సరం వేడుకల(31/1 రాత్రి)కు ప్రత్యేక ఈవెంట్స్ నిర్వహిస్తూ అర్ధరాత్రి ఒంటి గంట వరకు కార్యక్రమాలు నిర్వహించే 3 నక్షత్రాలపై హోటళ్లు, బార్లు, క్లబ్బులు, పబ్‌లు తప్పనిసరిగా 15 రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచించారు. ఈవెంట్ నిర్వహించే చోట తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ(మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013 కింద తప్పనిసరిగా ఎంట్రీ, ఎగ్జిట్ తోపాటు ప్రాంగణమంతా కవరయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్వాహకులు సరైన సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సరైన ఏర్పాట్లు చేసుకోవాలని, అశ్లీలతకు ఎక్కడ కూడా తావు లేకుండా చేసుకోవాలన్నారు. ఔట్ డోర్‌లో ఉండే సౌండ్ సిస్టమ్స్ రాత్రి 10 గంటలకు బంద్ చేయాలని, ఇండోర్‌లో ఉండే సౌండ్ సిస్టమ్ వారు అనుమతి తీసుకున్న వాళ్లు ఒంటి గంట వరకు మాత్రమే ఉపయోగించాలని సూచనలు చేశారు. సామర్థ్యానికి మించి టికెట్లు జారీ చేయొద్దని, అంతకు మించి వస్తే టికెట్లు జారీ చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, తద్వారా శాంతి భద్రతల సమస్యలు కూడా తలెత్తుతాయన్నారు. ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ వాడకూడదని, ఈ విషయంలో పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో నిర్వాహకులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ డిపార్టుమెంట్ నిబంధనల మేరకు నిర్ణీత సమయం వరకే మద్యం ఉపయోగించాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈవెంట్‌కు వచ్చే కస్టమర్లు తిరిగి ఇండ్లకు వెళ్లే సమయంలో డ్రైవర్స్, క్యాబ్స్ అందుబాటులో ఉంచాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కస్లమర్లను దూరంగా ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఆదేశాల మేరకు ఫైర్ వర్క్స్‌ను ఉపయోగించవద్దన్నారు. ఆ రోజు రాత్రి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఉంటుందని సీపీ తెలిపారు.

నగరంలో గంజాయి చాక్లెట్ల విక్రయం

వ్యక్తి అరెస్ట్, 4.957 కిలోల మత్తు పదార్థాలు స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబర్ 12(నమస్తే తెలంగాణ) : బీహార్ కేంద్రంగా నగరంలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని రంగారెడ్డి జిల్లా ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 4.957 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్దవుత్తున విద్యార్థులకు మత్తు చాక్లెట్లు విక్రయిస్తున్న ముఠాను సదరు పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు పట్టించడం, ఆ తరువాత పలు చోట్ల ఈ మత్తు చాక్లెట్ల విక్రయదారులు వేర్వేరు ఘటనల్లో పోలీసులు, అబ్కారీ అధికారులకు పట్టుబడిన ఘటనలతో కొంత కాలంగా తగ్గుముఖం పట్టిన ఈ మత్తు చాక్లెట్ల విక్రయాలు మళ్లీ మొదలయ్యాయి. ఎస్‌టీఎఫ్ సీఐ సుభాష్‌చందర్ కథనం ప్రకారం... బీహార్‌కు చెందిన వీరేంద్ర పండరీ స్వరాష్ట్రం నుంచి గంజాయి చాక్లెట్లను తీసుకువచ్చి బోడుప్పల్‌లోని గౌతంనగర్ మురికివాడలో కూలీ పనులు చేసేవారికి రూ.15కు ఒక చాక్లెట్ చొప్పున విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు గురువారం మత్తు చాక్లెట్లు విక్రయిస్తున్న నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 4.957కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఎస్ ఐలు అఖిల్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు సుధాకర్, రవి, కిషన్‌రావు, సుధీశ్ శ్రీనివాసులు ఉన్నారు.

గంజాయి డాన్ అంగూరిబాయి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలకు సంబంధించి 10 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న అంగూరిబాయిని అబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. ధూల్‌పేట ప్రాంతానికి చెందిన అంగూరిబాయి పెద్దఎత్తున గంజాయి విక్రయాలు జరుపుతూ ఇప్పటికే 13 కేసుల్లో జైలు శిక్ష అనుభవించింది. అయినా ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే నేరాలకు పాల్పడుతున్నది. ఈ క్రమంలో నిందితురాలిపై 10 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్‌లో 3 కేసులు, మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్‌లో 4 కేసు లు, ఆసిఫ్‌నగర్, గౌరారం పోలీస్‌స్టేషన్‌లలో పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కాగా, 10 కేసుల్లో అబ్కారీ, లా అండ్ ఆర్డర్ పోలీసులకు దొరక్కుండా మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న నిందితురాలిని ఎట్టకేలకు గురువారం కార్వాన్ ప్రాంతంలో ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు.

మారణాయుధాలు చూపించి..

రెండు కిలోల బంగారు ఆభరణాలు చోరీ

చిక్కడపల్లి, డిసెంబర్ 12: దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం భారీ దోపిడీ జరిగింది. దుండగులు కత్తులు, తుపాకులను చూపించి రెండు కిలోల బంగారు ఆభరణాలు చోరీ చేసి పారిపోయారు. వివరాలిలా ఉన్నాయి. కలకత్తాకు చెందిన రంజిత్ ఘొరల్ గత కొన్నేండ్లుగా దోమలగూడ అరవిందనగర్ కాలనీలో జీప్లస్-1 ఇండిపెండెంట్ ఇంట్లో నివాసం ఉంటూ బంగారం వ్యాపారం చేస్తున్నాడు. నగరంలోని పలు బంగారం దుకాణాల్లో ఆర్డర్లపై ఆభరణాలు తయారు చేస్తాడు. రంజిత్ ఘొరల్ వద్ద కలకత్తాకు చెందిన సుమారు 50 మంది పనిచేస్తున్నట్లు సమాచారం. గురువారం తెల్లవారుజామున 10 మంది గుర్తు తెలియని వ్యక్తులు కారులో రంజిత్ ఇంటి వచ్చారు. దుండగులు ముసుగులు ధరించి కత్తులు, తుపాకీలతో ఇంట్లోకి చొరబడి రంజిత్‌తోపాటు వారి కుటుంబసభ్యులను భయపెట్టి ఇంట్లోని రెండు కిలోల బంగారు నగలు చోరీ చేసి ఉడాయించారు. విషయం తెలుసుకున్న దోమలగూడ పీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించగా, క్లూస్ టీమ్ వచ్చి వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

SCRAP FOR SALE

★Tenders are invited from the parties who are granted Registration by Pollution Control Board for lifting the Scrap (Cut Belts, Nitrile Flash, Polyester Cord, Scorched Compound, Damaged Oil Seals, Moulded Rubber Products, MS Plastic Barrels, Plastic Carbouys, Polythene Waste, Oil, MS Scrap, Wood, Kachara Scrap & Other Misc.) on Daily basis. Interested Parties may Contact the under signed for inspection. Last Date of Submission 19-12-2024. Contact: Manager (Materials), J.K. Fenner (India) Limited, 4&22, IDA, Phase-IV, Patancheru-502 319. Phone: 08455242636, 9908153792. NT-KMM

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

WANTED

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338978-All

CHANGE OF NAME & DOB

★I, JANGA PADMA, W/o. J Prabhakar Reddy, R/o. Villa No. 6, Greenspace Fort View-1, Neknampur (V), Gandipet, Puppalaguda, K.V.Rangareedy, TG. have Changed My Name from JANGA PADMA & D.O.B. (1-9-1971) incorrect to KOLLI PADMA D.O.B. (1-6-1971) Correct with immediate effect. NT-327119

★I, Smt. M.PADMA SHREE, W/o. Late Sri D.Madhusudhan, Service No. 14443714-L, Rank: GNR, R/o. No. 93, New Gandhi Nagar, Tirumalalgiri, R.K.Puram, Hyd-500 056, TG. In Army Records due to clerical mistake My Name and DOB is incorrectly mentioned as D. APARNA, 21st April 1985 which I'm getting corrected as M.PADMA SHREE 21st July 1986 in the Army Records for all the future purposes, Affidavit No. BG683925. NT-326910

CHANGE OF NAME

★I, RAHUL SHAH, S/o. Mansukhlal Talakchand Shah, R/o. F-404, Greenmark Galaxy Apartment, Lane beside Gem Motors, Hi-Tension Road, Raghavendra Colony, Kondapur, Hyd-84, TS, hereby inform that as per Aadhar RAHUL SHAH and as per Passport SHAH RAHUL AKA RAHULKUMAR MANSUKHLAL, both Names are same and belong to me only. NT-Giridhar

★I, RAHUL SHAH, Slo. Mansukhlal Talakchand Shah, R/o. Kondapur, Hyd-84, hereby inform that, as per My Passport My Spouse's Name as PRANJAL RAHUL AKA RAHULKUMAR SHAH and as per My Spouse/Wife's Aadhar her Name PRANJAL RAHUL SHAH, both Names are same and belong to My Spouse/Wife only. NT-Giridhar

★I, MINUPURI SHASHANK REDDY, S/o. Minupuri Narsimha Reddy, H.No. 34-119/6/429/1, Janapriya Township, Mallapur, Uppal, Hyd- 500 076, T.S. My Name mentioned as MIDIPURI SHASHANK REDDY and MINUPURI SHASHANK REDDY in My Aadhaar & PAN MIDIPURI SHASHANK REDDY and MINUPURI SHASHANK REDDY is one and the same person belong to me. NT-326909

★I, Mrs. SAINULLA SWAPNA, W/o. Sainnulla Narsimha Reddy, R/o. H.No. 2-31/A/1/2/A, Shivaji Nagar, Serilingampally (M), R.R. Dist., Hyd-500 019, says that her Name was Recorded in Passport as SWAYANNOLLA SWAPNA, W/o. Narsimha Reddy Swayannolla. So, I declare that both Names pertains to one and the same person (i.e., myself). NT-337352

కావలెను

ప్రముఖ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఈపీఎఫ్ + ESI ఇవ్వబడును. పనిచేయు ప్రదేశం: విద్యానగర్, హైదరాబాద్. అర్హత: సెక్యూరిటీ పనిలో అనుభవం తప్పనిసరి. మీ పూర్తి బయోడేటాతో సంప్రదించండి: 9154144349/9951599513

CHANGE OF NAME

★I, JAIRAJ CICILIA (Old Name), R/o. H.No. 224, Lal Bazar, Thirumalagiri, Hyd-500 015. Changed My Name as RAJ CICILIA (New Name), W/o. Robin Richard. NT-327119

★I, KUSUKUNTLA MADHAVA REDDY, S/o. K.Sathi Reddy do hereby declare that all Names of My Daughter i.e., KUSUKUNTLA AASHIKA REDDY, KUSUKUNTLA AASHIKA and K.AASHIKA belong to one and the same person. NT-326895

★K.UDAYASRI, W/o K.Yadagiri, H.No. 2-7-30,31, Telugu Basthi, Macha Bollaram, Alwal, Hyd., TG-500 010, here by inform that My Old Name K.UDAYASRI, Now I Changed N.PADMAJA for all purpose. NT-326897

★I, MS ROHIT NATH, M ROHIT NATH (Both are My Old Names), S/o. Mandala Srinath, R/o. H.No. 1-21-260/1, Plot No. 77, Ram Chandriah Colony, West Venkatapuram, Secunderabad-500 015. Declare that I have Changed My Name as MANDALA ROHIT NATH (New Name). NT-326613

★I, THUDI SRINIVAS REDDY. S/o. Thudi Janga Reddy, R/o. 4-71 Raidurga, Gachibowli, Hyd-500 032, Telangana. Changed My Name as THUDI NAVADEEP REDDY, S/o. Thudi Srinivas Reddy. NT-333100

LOST

★I, NARESH KUMAR PUJARI, S/o. P.Shankar Rao, R/o. H.No. 21-21, Sharadha Nagar, DSNR, Hyd-60. I Lost My Original Sale Deed No. 7395/2016, SRO Ibrahimpatnam, P.No. 95, North Side, Eliminedu (V) IBP, Dist. R.R. while renovating My House. If found, Call: 7331175686. NT-337703

★P.SOWMYA, D/o. Koteswara Rao, C/o. Vamsi Krishna Motukuri, Plot No. B1001, Honer Vivantis, Tellapur, Near My Home Sayuk, Gopanpally, Serilingampally, K.V. Rangareddy, Telangana- 500 046. Lost My Original Sale Deed with bearing No. 9105/07, SRO Medchal-Malkajgiri, while travelling. If anybody found, pls. Call: 9866869890. NT-326896

★I, KALLA PRASADA RAO, S/o. Kalla Seshagiri Rao, H.No. 7-2-49/5/102, DNM Colony, Sanathnagar, Hyderabad, Telangana-500 018, have Lost My Original Passport No: A7486042. If anybody is found, kindly inform us: 7032445405. NT-2167

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" స్వరాజ్ కార్యాలయం, #8-2-683, 1/